జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 26 | మార్చి | 2025 ◆ పేజీలు : 7



## గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం

- గిరి ఉత్పత్తులకు మ్యూజియం ద్వారా మార్కెటింగ్ : మంత్రి పొంగులేటి



**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ,

మిగతా 2 లో...



7 లో..

## కాసుల కోసం...
# కడుపు కోత

- తగ్గుతున్న సాధారణ ప్రసవాలు..
- పెరుగుతున్న సిజేరియన్ ల సంఖ్య
- ప్యాకేజీల పేరుతో ప్రైవేట్ హాస్పటల్ లలో ఆపరేషన్లు
- ఆడబిడ్డ అమ్మవాలంటే అష్ట కష్టాలే
- ఆపరేషన్ తో భవిష్యత్ లో ఇబ్బందులేన్నో...



## కూడు పెట్టని... కుల వృత్తి!

- వేసవిలో ప్రతి ఇంట్లో చల్లని కుండ
- టీ స్టాల్ లో కుండ చాయ్ స్పెషల్
- పురాతన వస్తువుల వైపు మొగ్గు
- సీజన్ వచ్చినప్పడే అమ్మకాలు
- ఆశించిన మేర ఆదాయం లేక అవస్థలు.!

**ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి:** ఆధునిక యుగంలో మట్టి పాత్రల వాడకం తగ్గిందనే చెప్పొచ్చు. దింతో కుల వృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ఆకలి కేకలు తప్పడం లేదు. ప్రస్తుతం ఏ ఇంట చూసినా ఫ్రిజ్ లు, లోహపు పాత్రలే దర్శనమిస్తు న్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో చల్లని కుండ నీళ్లను తాగేందుకు జనాలు ఇష్టపడుతుం టారు. టీ స్టాల్ లో కూడా కుండ చాయ్ స్పెషల్ కాగా, పెరుగు షాపుల్లో

మిగతా 2 లో...

## ఉపాధి పనుల్లో పలుగు పట్టిన కలెక్టర్

- కూలీలతో కలిసి మట్టి పని చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్



**టేకులపల్లి,మార్చి 25, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండ్ పనిని పరిశీలించి కూలీలతో పాటుమంగళవారం ఉదయం 7.30 గం లకు జిల్లా కలెక్టర్ సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు

మిగతా 2 లో...



## రాముడు నడయాడిన...
# భద్రాద్రికి కొత్త శోభ

- దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు
- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం
- భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం
- భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

**భద్రాచలం ,మార్చి 25,(ప్రజాజ్యోతి ):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



మిగతా 2 లో...

# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజయం

(మొదటి పేజీ తరువాయి...)

హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం నాడు శాసనసభ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ మ్యూజియం గిరిజన సంప్రదాయాలను, వేషభాషలను, జీవన విధానాన్ని, హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

# ఉపాధి పనుల్లో పలుగు పట్టిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

అడిగి తెలుసుకున్నారు,ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పాండ్ నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు.ముగ్గురు రైతులు యాదగిరి, రవి, శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. సంతృప్తి వ్యక్తం చేసినారు.ఎర్రాయి గూడెం గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి, బీమ్లు షేడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించినారు. రైతులకు అధికారులకు పలు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్ బి)/జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన మేడం , ఎంపీడీవో జి. రవీందర్ , ఎంపీఓ గాంధీ , ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టిఏ ఈశ్వరి, ఎఫ్ఏ లు కార్యదర్శిలు , ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్కంఠభరితంగా బార్' ఎలక్షణం

- సాధారణ ఎన్నికలను తలపిస్తున్న వైనం
- నువ్వా నేనా అంటూ కోట దేవదానం ,చైతన్య






**భద్రాచలం టౌన్ ,మార్చి 25(ప్రజాజ్యోతి ):** భద్రాచలం లో బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రచారం ఉత్కంఠభరితంగా సాగుతుంది . బార్ అసోసియేషన్ ఎన్నికలలో కోట దేవదానం ,చైతన్య లు ప్రెసిడెంట్ గా తలపడుతున్నారు. దింతో కోట దేవదానం ,చైతన్య ప్యానెల్ మధ్య నువ్వా నేనా అన్నట్టుగా ప్రచారం సాగుతుంది . గత సంవత్సర ఎన్నికలలో చైతన్య ,కోట దేవదానం ల మధ్య హాంగ్ రావడంతో అధ్యక్ష పదివికి చెరో ఆరునెలలుగా పంచుకున్నారు .ప్రస్తుతం ఇప్పుడు జరుగుతున్నా ఎన్నికలలో ఇద్దరు చాలా జాగ్రత్తగా అధ్యక్ష పదవి కోసం పావులు కదుపుతున్నారు .101 ఓట్లలో 51 వస్తే అధ్యక్ష పదవి వారికీ దక్కుతుంది .101 మందిలో ఎంత మంది హాజరు అవుతారు .ఎంత మంది గైహాజరవుతారు అనే లెక్కలు వేస్తూ అధ్యక్ష పదవి కోసం పావులు కదుపుతున్నారు ,రేపు జరిగే బార్ ఎన్నికలలో ఎవరికి అదృష్టం వరిస్తుందో వేచిచూడాల్సిందే .

# రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ

(మొదటి పేజీ తరువాయి...)

ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమికి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.





**అడిగిందే తడవుగా ....**

ఆదివారం రోజున ఆలయ EO మరియు పండితులు గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూ సేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది

# కూడు పెట్టని కుల వృత్తి..!

(మొదటి పేజీ తరువాయి...)

కుండ పెరుగుకు భలే గిరాకీ ఉంటుంది. మోడ్రన్ యుగంలో కుండల వాడకం పెరిగినప్పటికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని కుమ్మరులు అంటున్నారు. ఆయితే నిపుణులు మాత్రం మట్టి కుండలను వాడడం వలన ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని సూచిస్తున్నారు. ఆధునిక యుగంలో అలంకార వస్తువులుగా అనేక మట్టి పాత్రలు పట్టణాల్లో కనబడుతున్నాయి. పెద్ద పెద్ద కూజాల వంటి పాత్రలు వాటిపై అనేక అలంకారాలతో పువ్వులు మొదలగు వాటితో ఎంతో అందంగా కనబడుతున్నాయి. నీళ్లకు కూజాలు, కుండలు, దీపావళికి ప్రమీదల కొరకు మట్టి పాత్రలు పట్టణాలలో ఇప్పటికీ కనబడుతూనే ఉన్నాయి. అంతరించి పోతున్న కుమ్మరి వృత్తికి పాత వాసనాలు తెలియజేయడానికి ఇవే ఆధారాలు





**కుమ్మరి వామి అనగా...**

ఆరిన కుండలను కాల్చడానికి ఉపయోగించే ఒక పొయ్యి లాంటిది ఇది అర్ధ చంద్రాకారంలో ఉండి మధ్యలో సుమరు మూడడుగల ఎత్తు ఉండి కింద ఒక అడుగు కైవారంలో ఒక రంధ్రం ఉండి ఒక్కడుగు మందంతో గోడ ఉండి ఆ గోడ రానురాను ఎత్తు చివరకు భూమట్టానికి ఉంటుంది. దీనినే కుమ్మరి వామి అంటారు. ఆరిన కుండలను ఇందులో నిండుగా వరుసగా పేర్చిన తర్వాత అన్ని కుండలను కలిపి పైన చెత్త, ఇతర ఆకులు, అలుములతో కప్పులాగా వేసి దానిపై బురద మట్టితో ఒక పొరలాగ అంతటికీ ఒక కప్పు వేస్తారు. ఇప్పుడు ముందున్న రంధ్రంలో చెత్త, కంపలు మొదలగునవి వేసి మంట పెడతారు. అలా సుమారు ఒక రోజు కాల్చి ఆ తర్వాత దాన్ని అలాగే వదిలేస్తారు. ఆ వామి చల్లారిన తరువాత ఒక వైపున మెల్లిగా పై నున్న కప్పును తొలగించి తనకు కావాల్సిన కుండలను తీసుకుంటారు. ఆవిదంగా కుమ్మరి కుండలను తయారు చేస్తారు.

**మట్టి కుండ ప్రత్యేకతలు...**

మట్టి కుండలు గతంలో ప్రతి ఇంట్లోను అత్యవసరం. నీళ్లు తాగే గ్లాసులు తప్ప ఇంకొన్ని చిన్న వస్తువులు తప్ప మిగతావన్ని మట్టితో చేసినవే అదొక సాంప్రదాయం. మట్టి కుండల్లో చేసిన వంటలు రుచిగా ఉంటాయని నమ్మేవారు. ఆ తర్వాత కొంత కాలానికి లోహ పాత్రలు వచ్చినా కొన్ని వంటలను మట్టి పత్రాలతోనే వండేవారు. అలా వంటింటి పాత్రలే కాక ఇళ్లలో ధాన్యం నిల్వ చేసుకునే పెద్ద వస్తువులైన ఓడ, కాగు బాన, నీళ్ల తొట్టి, పొంత మొదలగునవి కూడా మట్టితో చేసినవే. ప్రస్తుతం ఇటువంటివి చాలా వరకు కనుమరుగయ్యాయి. కొన్ని ఇళ్లలో పాతవి కొన్ని ఇప్పటికి కనబడతాయి. కరోనా మహమ్మారి పుణ్యమా అంటూ ప్రతి ఇంట్లో కుమ్మరి కుండలు వచ్చాయి. ఇంట్లో ఫ్రిజ్ ఉన్న నీరు తాగడం చాలా వరకు తగ్గించుకున్నారు. అంతే కాకుండా బిర్యానీ సెంటర్లలో కూడా కుండ బిర్యానీ చేస్తున్నారు. గతంలో మన తాతలు, తల్లులు కుండలలో వంట చేసుకునే వాళ్ళం అని చెబితే విన్నాం. ఇప్పుడు పలు దుకాణాల సముదాయాలలో ప్రస్తుతం చూస్తూ ఉన్నాం. రాబోయే తరంలో పాత రోజులు రావచ్చేమో అందుకే ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు అర్ధం చేసుకోవాలి. ఏది ఏమైనా ప్రస్తుత కాలంలో కొంత మేరకైనా మట్టి పాత్రలను వాడి కుమ్మరులకు ఉపాది కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏప్రిల్ 27న హైదరాబాదులో జరిగే కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విసిగి పోతున్న ప్రజలు
- బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలకు న్యాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి వనమా



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 25, ప్రజా జ్యోతి :** ఏప్రిల్ 27న హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వ ర్యంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మం త్రి వెంకటరావు పిలుపునిచ్చారు. మంగళవారం పాత పాల్వంచలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 27న జరిగే బహిరంగ సభలో కెసిఆర్ దిశా నిర్దేశాలు చేయడంతో పాటు పార్టీ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై చర్చించినట్లు ఆయన తెలిపారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఆరు గ్యారెంటీల అమలు అస్తవ్యస్తంగా ఉందని , రుణమాఫీ ఏ ఒక్కరికి అందలేదని, రుణమాఫీ ఒక బూటకం అని అన్నారు. ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు గెలిపించుకున్నామా అని ప్రజలు తమ వద్దకు వచ్చి అసహనం వ్యక్తం చేస్తున్నట్లు వనమా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమకు న్యాయం జరుగుతుంది అనుకున్నాం కానీ అందరికీ అన్యాయం జరుగుతుందని ప్రజలు తమ వద్దకు వచ్చి మొరపెట్టుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తగూడెం నియోజకవర్గంలో నిరుపేదలకు 80 వేలు ఇల్లు నిర్మించి ఇచ్చామని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని తన హయాంలోనే అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పేదొకటి, చేసేదొకటి మాదిరిగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఒక మాట, ఎమ్మెల్యేలు ఒక మాట, కార్యకర్తలు ఒక మాట చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టుకుంటూ పొంతన లేకుండా ఉన్నారని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. విలేకరుల సమావేశంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి ,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు వనమా రాఘవేంద్రరావు, మంతపురి రాజు గౌడ్, కాంపల్లి కనకేష్, కనగాల బాలకృష్ణ, మల్లెల శ్రీరామ్ మూర్తి, మల్లెల రవిచంద్ర, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్ రావు, మంజు, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి: వేముల నరేష్



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 25, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఉన్న గ్రామాలలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మండలంలో నీటి కొరత రాకుండా సంబధిత నీటి శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ కోరారు. మంగళవారంరర మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడు తూ మండలంలో పలు గ్రామాల్లో గత కొద్ది రోజులు నుండి నీళ్ళు గతం కంటే తక్కువగా వస్తున్నాయి అని పలువురు ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు అయితే నీటి సమస్య లేదు కానీ వచ్చే నీళ్ళు కంటే తక్కువ వస్తున్నాయి కావున రానున్న కాలంలో ఇంకా ఎండలు ఎక్కువగా వుంటాయి. మండలంలో అన్ని గ్రామాల్లో నీటి కొరత లేకుండా చూసి మండల ప్రజలకు నీళ్ళు అందించాలని సంబంధిత అధికారులను కోరుతున్నాము. కొన్ని పంచాయతీలలో కేవలం మిషన్ భగీరథ నీళ్ల మీదనే ఆధారపడుతున్నారు. రానున్న రోజుల్లో మోటర్లు, బోర్లు లేని పంచాయతీలలో బోర్ల నిర్మాణాలు చేపట్టవలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా పలు గ్రామాల్లో పదులు సంఖ్య లో చేతి పంపులు వున్న అవి పని చేయడం లేదు వెంటనే చేతి పంపులు మరమ్మత్తులు చేసి నీళ్ళు గ్రామాలకు అందించాలని కోరారు.

## భోళ్ల సూర్యం జన్మదిన వేడుకలు



**ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భోళ్ల సూర్యం జన్మదిన వేడుకలను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ ను కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, నాయకులు పడిదల నవీన్, పెద్దినేని హరినాథ్ బాబు, గోపగాని రాజు, చెరుకుమల్ల శంకర్, సైదా మియా, మేకల రమేష్, నీలపు రమేష్, మాజీ సర్పంచ్ లు పాయం స్వాతి, కల్తీ పద్మ, నాయకులు స్వరూప, చిల్లా విజయ భారతి దేవీ, కమలమ్మ, శారదా, అనూష తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచని నియోజకవర్గంగా ప్రకటించాలి

- జనాభా ప్రాతిపదికన ఎస్సీ నియోజకవర్గంగా ప్రకటించాలి
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి



**పాల్వంచ, మార్చి 25, ప్రజాజ్యోతి :** త్వరలో జరగబోయే పునర్విభజనలో పాల్వంచ మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి, జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందరరావు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విడదీసిన సమయంలో కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు జిల్లా పరిధిలోకి వచ్చాయని, కొత్తగూడెం అసెంబ్లీ సీటు జనరల్ కాగా, మిగతా నాలుగు నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించారని,జిల్లాలో ఎస్సీలకు ఒక్క అసెంబ్లీ సీటు లేకపోవడంతో ఎస్సీల ప్రజాప్రతినిధి లేరని, దీనితో జిల్లాలో దళితులు అధికంగా ఉన్నా అభివృద్ధిలో వెనుకబడి ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే పునర్విభజనలో కొత్తగూడెం జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పాల్వంచ మండలాన్ని విడదీసి, పాల్వంచ మండలం, ములకలపల్లి మండలం, బూర్గంపాడు మండలాలను కలుపుతూ పాల్వంచ అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించి,జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు ఎస్సీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీనివల్ల పాలనా సౌలభ్యం జరగడమే కాక, జిల్లాలో దళితులకు ప్రాతినిధ్యం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. త్వరలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు ఆధ్వర్యంలో పాల్వంచను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి, అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించే వరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము, నాయకులు పెంకి శ్రీనివాస్, కాల్వ రామారావు, పిల్లి మల్లేష్, గుర్రం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ధృవీకరణ పత్రాలతో ధర్జాగా ఉద్యోగం

- అంగన్వాడీ టీచర్ల నిర్వాహకం
- అపరిశుభ్రతకు ఆనవాళ్లు.. ఈ అంగన్ వాడీ కేంద్రాలు





**పాల్వంచ, మార్చి 25, ప్రజాజ్యోతి :** చదువుకున్న వారికే సకాలంలో ఉద్యోగం రాక పొట్ట చేతపట్టకుని నానా ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులను మనం చూసే ఉంటాం. ఇక్కడ మాత్రం ఏకంగా నకిలీ ధృవీకరణ పత్రాలతో అంగన్వాడీ ఉపాధ్యాయురాలిగా చెలామణి అవుతుంది. అధికారులకు ఈ విషయం తెలియదా.. లేక గోప్యంగా ఉంచారా అన్నది... తెలియదు కాని పాల్వంచ మండలం ఇల్లందు పాడు తండా, పాండురంగాపురం కు చెందిన అంగన్వాడీ ఉపాధ్యాయురాలు చదివింది 7 వ తరగతి మాత్రమే కాని అంగన్ వాడీ కొలువును సంపాదించుకున్నది . ఏకంగా అధికారులనే బురిడి కొట్టించి ధర్జాగా ఉద్యోగాన్ని చేస్తున్నప్పటికీ అధికారులు దృష్టి సారించకపోవడం పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ ఉపాధ్యాయురాలు అతి పెద్దగా చదవక పోయినా 7వ తరగతి చదివినట్లు కొలువు సంపాదించి తాను నిర్వహిస్తున్న అంగన్ వాడీ కేంద్రాన్ని అస్థ వ్యస్థం చేసి అంగన్ వాడీ సరుకులు అంగట్లో అమ్ముతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ అధికారులు ఏమి పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజల నుండి విమర్శ లేవనెత్తుతుంది. ఇప్పటికైనా అధికారులు పాండురంగాపురాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా పాల్వంచ మండలంలోని తవిశెల గూడెం, ఇల్లందు పాడు తండా ప్రాంతానికి చెందిన అంగన్వాడీ కేంద్రాలు అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా నిలిచాయి. పిల్లలు వచ్చి చదువుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కోళ్ల ఫారాలుగా తలపించే విధంగా దర్శనమిస్తున్నాయి. ఇందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చదివింది కొద్దిపాటేనని , విద్యాబోధన చేయడం సాహసోపేతమేనని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రాజెక్టు డైరెక్టర్ స్వర్ణలత లెనీనా ఏమంటున్నారంటే...

గతంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ 7వ తరగతి చదివిన కొంతమందికి కేటాయించారు. అదే తరహాలో అప్పటినుంచి ఇప్పటి వరకు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అయితే ఆ కేంద్రాలను అపరిశుభ్రతగా ఉంచడం కొంత బాధాకరమే. పలువురు ఫిర్యాదు మేరకు తప్పకుండా చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని ప్రజాజ్యోతికి వివరణ ఇచ్చారు.

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

- 108 మంది విద్యార్థినులు ఎంపిక

**కొత్తగూడెం, మార్చి 25 , ప్రజాజ్యోతి :** స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థినిలు ఈ నెల 19 న ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు నిర్వహించబడిన "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025" నందు మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం 3 జిల్లాల నుండి 108 మంది విద్యార్థినులు డిస్టిక్ లెవెల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ నందు పాల్గొనగా 10 మంది విద్యార్థినిలు ఎంపికవగా సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు కుమారి కె. వెన్నెల ఎంపిసిఎస్ మూడవ స్థానం, కుమారి ఎండి అయేషా తహూర ఎంపిసిఎస్ నాలుగవ స్థానంలో ఎంపికై స్టేట్ లెజిస్లేటివ్ అసెంబ్లీ నందు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరీ గుండా శ్రీనివాస్ కరస్పాండెంట్ కె.సునీల్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద అభినందనలు తెలియజేశారు. విద్యార్థినిలు స్టేట్ లెజిస్లేటివ్ నందు మరింత ఉత్సాహంగా పాల్గొని గెలుపొందాలని ఆకాంక్షించారు.





## అంగన్వాడీ కేంద్రంలో 'బేటీ జన్మోత్సవ్' వేడుకలు



**కొత్తగూడెం, మార్చి 25, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి , డిహెచ్ ఇ డబ్ల్యు సిబ్బంది , కొత్తగూడెం, కూలి లైన్ 6 అంగన్వాడీ కేంద్రంలో నేడు అవగాహన కార్యక్ర మం , 'బేటీ జన్మోత్సవ్' (బాలికా శిశు జనన వేడుక) నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ బాలికా శిశువు ప్రాముఖ్యతపై అవగాహ న కల్పించడం, బాలికల జన్మస్తోవా వేడుకలు జరుపుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. వేడుకలో భాగంగా, నవజాత బాలికల తల్లులను సాధారంగా సత్కరించారు. ఒక్కొక్కరికి ఫ్రాక్ స్వీట్లు అందించారు. అంగ న్వాడీ కేంద్రంలో ఒక మునగ మొక్కను నాటారు, ఇది బాలికల వృద్ధి , అభివృద్ధి శ్రేయస్సుకు చిహ్నంగా నిలిచింది అని అన్నారు.

## ఐ.ఎన్.టి.యు.సి లో యువతకు ప్రాధాన్యం

- వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం, మార్చి 25, ప్రజాజ్యోతి :** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ అడ్వసరీ బోర్డ్ చైర్మన్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ నూతన కమిటీలలో యువతకు ప్రాధాన్యమిస్తూ ఐఎన్టియు సి యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నటువంటి కార్యకర్తలకు నియా మక పత్రాలు అందజేశారు.ఈ సంద ర్భంగా వైస్ప్రెసిడెంట్ రజాక్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టి యుసి యూనియన్ ద్వారా మాత్రమే సింగరేణి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్రప్రభుత్వం సహాయ సహకారాలతో , జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరే ణిలో నూతనంగా బొగ్గు బావులు సాధి స్తామని , సింగరేణి కార్మికుల చిరకాల కోరిక అయినటువంటి సొంత ఇంటి కల , కార్మికుల పెర్క్స్ పై ఆదాయపన్ను రద్దు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా 136 సంవత్సరాల చరిత్రలో సింగరేణిలో కాం ట్రాక్టు ఉద్యోగులకు 5000 రూపా యలు ఇప్పించిన ఘనత ఐ.ఎన్.టి. యు.సి యూనియన్ సాధించామని తెలియజేశారు. ఐఎన్టీయూసీ యూని యన్ సింగరేణి సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం , ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడడం , నూతన హక్కుల సాధన విషయంలో ఎల్లప్పు డూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. నూతనం గా కమిటీలో నియమితులైన మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ కాజా మొయినుద్దీన్ , ఓల్డ్ సిహెచ్పి ఇన్చార్జి చంద్రమౌళి , మైన్స్ కమిటీలో సభ్యునిగా దావూద్ అలీ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జనగా మ శ్రీనివాస్ , నాగేంద్రరావు, ఇతర నా యకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య , సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య , రామారావు ( ఫిట్ సెక్రెటరీ జె.వి .ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్ర టరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్ర టరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , రామ చందర్ , దావూద్ , నరేందర్ , ఖాజా మొయినుద్దీన్ , రత్నాకర్ , కలవల శ్రీని వాస్ , పొట్టి కిరణ్ , మురళి , వెంకట స్వామి , జనగామ శ్రీనివాస్ , షట్రక్ బా బు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్లో విద్యార్థుల ప్రతిభ

- 15 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, ప్రశాంస పత్రాలు అందజేత



**కొత్తగూడెం, మార్చి 25, ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం నుండి ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులు గత నవంబర్ 30వ తారీకున నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నందు 86 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 15 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఆ మెడల్స్ ను, సర్టిఫికెట్లను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆఫీస్ నందు పిల్లలను అభినందించి మెడల్స్ ని, సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయులు డి పూల్ సింగ్, ప్రైమరి ఇంచార్జి పి ధనలక్ష్మి , సీనియర్ ఉపాధ్యాయుని ఎన్. శివరాణి, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇంకా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మరిన్ని మెడల్స్ , ప్రశంసా పత్రాలు సాధించాలని ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## జర్నలిస్టుల వంటావార్పుకు మద్దతు తెలిపిన జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం మునిసిపాలిటీ, మార్చ్ 25, ప్రజాజ్యోతి :** గత ప్రభుత్వం జిటర్నలిస్టుకు 10 ఎకరాలు భూమిని ఇస్తాము అని చెప్పి వారికి స్థలమును సహితం చూపించి ఇప్పుడు ఎకరానికి 2కోట్లు కట్టమనడం శోచనీయం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ అన్నారు. మంగళవారం 6 వ రోజు ఏర్పాటు చేసిన వంటా వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వ ఉద్యోగులు కాదు, ప్రైవేట్ వ్యాపారులు కాదు కావున ఏకారాన్ని 2 కోట్లు జర్నలిస్టులు ఏలా కట్టగలరు అని వాపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 సంవత్సరాల కు పైబడి ఎంతోమంది పాత్రికేయులు నిరాడంబరంగా ప్రభుత్వ, రాజకీయ, సామాజిక, విద్య , వైద్య , న్యాయ పరమైన వార్తలను ప్రజలకు చేరవేస్తున జర్నలిస్ట్ లకు స్థలాలను కేటాయించి వారికి ఇంటి నిర్మాణం కూడా చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా, మండల నాయకులు పాల్గొని జర్నలిస్టులకు మద్దతు తెలిపారు.

## గ్రూపు-2 లో సత్తా చాటిన రెవెన్యూ ఉద్యోగి



**టేకులపల్లి,మార్చి 25,ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలంలోని తాసిల్దారు కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న అఫ్రిద్ బిఈ మెకానికల్ ఇంజనీరింగ్, ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి గతంలో ఆర్ఆర్బి ,ఎన్టిపిసి లలో ఉద్యోగములను సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. టేకులపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ సహాయకులుగా పని చేస్తూ గ్రూప్ 4 జిల్లాలో 3వ ర్యాంక్ సాధించి గ్రూప్ వన్ లో 448 మార్కులు గ్రూప్–2 లో 377 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 313 ర్యాంక్ గ్రూప్ 3 లో 22వ ర్యాంకు సాధించడం విశేషం ఒక జూనియర్ లెక్చరర్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 21వ ర్యాంకు సాధించిన అఫ్రిద్ ను టేకులపల్లి మండల తహశీల్దార్ ,కార్యాలయ సిబ్బంది వారిని అభినందించి సన్మానించారు. ఆనంద వేళలో కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు అందులో అధికారులు,సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## ఆశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి
- సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం
- బూర్గంపహాడ్ లో ప్లే కార్డ్స్ తో ఆశాల నిరసన

**బూర్గంపహాడ్,మార్చి 25 (ప్రజా జ్యోతి):** ఆరోగ్య రంగంలో ఆశాలు వెన్నెముక అని, పెద్ద పీట వేస్తామని గొప్పగా పొగడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాలను అరెస్టు చేయించడం నిర్బంధించడం సరికాదని, ఆశాలపై రాష్ట్రప్రభు త్వం నిర్లక్ష్యం వీడాలని సిఐటియు మండల క న్వీనర్ పాండవుల రామనాథం అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండవుల రామనాథం మాట్లాడుతూ ఆశాల సమస్యలపై ఛలో హైదరాబాద్ కమీషనర్ కార్యాల యం ముట్టడిలో ఆశాలను అక్రమ అరెస్టు చేశారని ఆయన అన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాల సందర్భంగా ఆశాలకు ఫిక్స్డ గా గౌరవ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని ఆయన అన్నారు. ఇతర సమస్యలు పరిష్కరించాలని, ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో అడుగడుగు నా బస్టాండ్ రైల్వే స్టేషన్లలో అరెస్ట్ చేసి నిర్బంధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆశాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పట్టుతుందని ఆయన అన్నారు.రాబోయే జెడ్పిటిసి, ఎం పీటీసీ,సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని రాష్ట్ర నాయక త్వాన్ని చర్చలకు పిలిచి పరిష్కరించాలని ఆ యన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కెవి పిఎస్ మండల కన్వీనర్ రాయల్ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ఈ తారా దేవి, ఎం.నాగమణి, టి. రత్న కుమారి, కే పార్వతి, పి చిట్టెమ్మ, జి.తిరుపతమ్మ, బి భారతి,జి నాగేశ్వరి, డిబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ సీటు సాధించిన ఎస్ ఇనిస్ట్యూట్ విద్యార్థి



**భద్రాచలం టౌన్, మార్చి 25(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలోని గల ఎస్ ఇనిస్ట్యూట్ విద్యార్థి నవోదయలో సీటు సాధించింది. కూనవరం మండలం తాళ్ల గూడెం చెందిన సోడీ స్నేహరాజ్యశ్రీ ఎస్ ఇనిస్ట్యూట్ నందు నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం శిక్షణ పొంది తన ప్రతిభ కనబరిచి నవోదయ స్కూల్ నంద సీటు సాధించుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా నవోదయ, సైనిక్ అర్హత పరీక్షలు కోసం శిక్షణ అందిస్తున్న యస్ ఇనిస్ట్యూట్ వరస విజ యాలు సాధించుకుంటూ వస్తుంది. వరుసగా 2021 నుంచి 2024 వరకు పదికి పైగా నవోదయ సైనిక్ సీట్లు సాధించి జయ కేతనం ఎగరవేసింది. ఎస్ ఇనిస్ట్యూట్ నిర్వాహకులు మాట్లా డుతూ విద్యార్థుల సామ ర్థతను బట్టి బేసిక్స్ నుంచి ఇంగ్లీష్,మాథ్స్ జనరల్ నాలెడ్జ్, రీజనింగ్ వంటి సబ్జెక్టులలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ విద్యార్థిని ఎంట్రెన్స్ ఎగ్జామ్ లకు తయారు చేస్తున్నామని, తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షలో సీట్లు సాధించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎంట్రన్స్ ఎగ్జామ్స్ కోసం, సైనిక్, నవోదయ,ఆర్ఎంఎస్, ఐఐటి కోసం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని అదేవిధంగా గ్రూప్, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలియజేశారు.

# శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఆర్టీసీ నుంచి అన్ని సదుపాయాలు కల్పిస్తాం

- కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కూస్రోషా ఖాన్




**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** శ్రీరామనవమికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుస్రోషా ఖాన్ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భద్రాచలం వచ్చే ప్రతి భక్తుడు తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి కంకణం కట్టుకొని పని చేయాలని ప్రయాణీకుల నుంచి మంచి పేరు సంపాదించాలన్నారు. భద్రాచలం– పర్ణశాలకు అధిక సంఖ్యలో బస్సులు నడపాలని తెలంగాణలోని అన్ని రూట్లలో ప్రయాణీకులు ఎటువంటి ఇబ్బంది లేకుండా బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్, కొత్తగూడెం తదితర జిల్లాలకు చెందిన డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ, గ్రామ దీపికల అక్రమ అరెస్టులు హేయమైన చర్య

- సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి



**భద్రాచలం టౌన్, మార్చి 25(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న ఆశ గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేయటం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో తమ న్యాయ మైన కోర్కెల కోసం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇవ్వాలని వివోఏ లకు కూడా కనీసం18000 వేతనం ఇవ్వాలని చలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొని సంబంధిత అధికారుల వద్ద ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు 36 రోజులు సమ్మె చేసిన సందర్భంలో నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దీక్షా శిబిరాల వద్దకు వచ్చి అనేక ఉకాదంపుడు ఉప న్యాసాలు చెప్పి మేము అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తలకు 18000 వేతనం ఇస్తామని అలాగే వివో ఏళ్లకు కూడా 18000 ఇస్తామని చెప్పి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు ఏమైనావని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు పూనుకుందని విమర్శించారు. వాడదాటేదాకా వాడ మల్లన్న వాడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లుగా ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ఉన్నదని అన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని సిఐటియు పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్ట చేశారు. మహిళలని కూడా చూడకుండా ఎర్రటి ఎండలో వాళ్లు తమ న్యాయమైన కోరికల కోసం హైదరాబాదు వచ్చి నిరసన తెలియజేయడం కోసం కమిషనరేట్ దగ్గర ధర్నా చేస్తున్నటువంటి వారిని అక్రమంగా అరెస్టు చేయడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాత ప్రభుత్వ బాటలో నడిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన న్యాయమూర్తి శివ నాయక్



**బూర్గంపహాడ్,మార్చి 25(ప్రజా జ్యోతి):** మండలంలోని సారపాక పరిధిలోని తాళ్ల గొమ్మూరు గ్రామంలో గల జివిఎస్ఈఎల్ సిటిఎఫ్టి హాస్టల్, బ్రోక్ చిల్డ్రన్స్ హాస్టల్ ను భద్రాచలం ప్రధమ శ్రేణి న్యాయమూర్తి, మండల్ లీగ ల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ శివ నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. హాస్ట ల్లో అందుతున్న సౌకర్యాలపై న్యాయమూర్తి ఆరా తీశారు.అనంతరం భద్రాచ లంలోని పోస్ట్ మెట్రిక్ డిగ్రీ గిరిజన బాలుర హాస్టల్ ను తనిఖీ చేశారు. మెనూ సరిగా అమలు చేయకపోవడంతో వార్డెన్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ నవోదయ పోటీ పరీక్షల్లో ప్రతిభ

**టేకులపల్లి, మార్చి 25, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ప్రముఖ గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ప్రతి సంవత్సరం నవోదయ పోటీ పరీక్షలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచేవారు. అలాగే ఈ సంవత్సరం నవోదయ పోటీ పరీక్షలలో పాల్గొన్న విద్యార్థుల ఫలితాలలో గిరిజన విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. అందులో భాగంగానే ఇటీవల వెలువడిన నవోదయలో విద్యార్థులు సీట్లు సాధించి పాఠశాలకు ఎంతో పేరును తెచ్చిపెట్టారు. అలాగే గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఏకలవ్య పాఠశాలలో కూడా సీట్లు విద్యార్థులు సాధించారని స్కూల్ యాజమాన్యం తెలిపారు. విద్యార్థుల మంచి ఫలితాలే మా యొక్క స్కూల్ భవిష్యత్ కోట్లు ఇచ్చినా కొన్ని మా యొక్క ఆనందమని వారు తెలిపారు.అంతేకాకుండా ఒలంపియాడు వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో ఇంటర్నేషనల్ ర్యాంక్స్ సాధించారు. విద్యార్థుల విజయానికి గాను ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తూ అర్హులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్ , ప్రిన్సిపల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి తెలియజేశారు. సీటు సాధించిన విద్యార్థి జయుష్ కి , కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు వార తెలిపారు.

## బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య



**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని సీతారామనగర్ కాలనీకి చెందిన సాయి(40) అనే వ్యక్తి గురువారం భద్రాచలంలోని గోదావరి బ్రిడ్జి మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకు న్నారు. ఉదయం సమయం లో బ్రిడ్జి మీదకు ఒక్కసా రిగా బ్రిడ్జి మీద నుంచి దూకడంతో సమీపంలోని వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు గజ ఈతగాళ్ల సహాయంతో మృతదే హాన్ని బయటకు తీసి పోస్టుమార్టంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్లను తనిఖీ చేసిన ఆర్ఐ




బూర్గంపహాడ్,మార్చి 25(ప్రజా జ్యోతి): బూర్గంపహాడ్ మండలంలో పలు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను బూర్గంపహాడ్ ఆర్ఐ నరసింహారావు మంగళవారం తనిఖీ చేశారు. ప్రభుత్వ అనుమతితో ఇసుక తరలిస్తున్న ప్రతి ఒక్క ట్రాక్టర్ కు బ్యానర్, కూపన్ ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారితోపాటు పోలీస్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం





**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశ్చర్యవచనం నిర్వహించారు. అలాగే వైదిక సిబ్బంది స్వామి వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి



**టేకులపల్లి,మార్చి 25, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలం పంచాయతీ కొండం గుల బోడు గ్రామానికి చెందిన కేలోత్ గోబ్రియ 49 సంవత్సరాలు అనే వ్యక్తి సోమవారం చేన్లో పనికి వెళ్లి ఎండ దెబ్బకు గురై ఎండ తీవ్రత కారణంగా ఇంటికి వచ్చి అస్వస్థకు గురయ్యాడు మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య బుజ్జి ఒక పాప, బాబు ఉన్నారు . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోరం సురేందర్ మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

## సంత 11 లక్షల 60 వేలు పలికిన సంత వేలం



**టేకులపల్లి, మార్చి25, ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించు సంత వేలం పాటలో 11 లక్షల 60 వేల రూపాయాలకు మూడ్ వాసు సొంతం చేసుకున్నట్లు మండల పంచాయితీ అధికారి గణేష్‌గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం టేకులపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయితీ కార్యాలయంలో టేకులపల్లి, గోలీయాతండా గ్రామ పంచాయితీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సంతను 48 వారాలకు వేలం పాట కార్యక్రమం ఎంపీడీవో రవీందర్రావు,ఎంపీవో గణేష్ గాంధీ ఆధ్వర్యంలో ఉదయం 11.30గంటలకు ప్రారంభించారు. తొలుత ఉదయం 10.30గంటలలోపు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలనే నిబంధన ప్రకారం 8 మంది డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. రెండు గంటల పాటు సాగిన వేలంను టేకులపల్లి గ్రామ పంచాయితీ మూడ్ తండా గ్రామానికి చెందిన మూడ్ వాసు 11 లక్షల 60 వేలకు వేలం పాడి సంత నిర్వహణ బాధ్యత చేజిక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గణేష్ గాంధీ, టేకులపల్లి కార్యదర్శి ఉప్పు దీప్తి, గోలియా తండా కార్యదర్శి ప్రశాంత్ ,స్థానిక మాజీ ఎంపీటీసీ జాలది అప్పారావు, మాజీ సర్పంచ్ బోడ సరిత ,గ్రామస్తులు ఇస్లావత్ రెడ్డి, భానుచందర్, భూక్య లాలునాయక్, దారవత్ బాలాజీ, భూక్య ఈరు, బోడ మంగీలాల్, మూడు హుస్సేన్, గుగులోత్ రవీందర్, మూడ్ బీచ్చు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ ఏఈగా ఎస్కే జానీ

**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి):** భద్రాచలం నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఎస్కే జానీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు జానీని కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జానీ మాట్లాడుతూ భద్రాచలంలో అధికారిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి సామాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ బాలకృష్ణ, కోశాధికారి పడిగ నరసింహారావు పాల్గొన్నారు.

## మాడవీధుల విస్తరణతో ఉపాధి కోల్పోతున్న తమకు న్యాయం చేయాలి

- ఆర్డీవోకు వ్యాపారుల వినతి



**భద్రాచలం, మార్చి 25 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ, అభివృద్ధిలో భాగంగా దేవాలయానికి దక్షిణ, తూర్పు భాగంలో బొమ్మల దుకాణాలు నిర్వహించే 50 మంది వ్యాపారులు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదరరావుకు మంగళవారం వ్యాపారులు వినతిపత్రం అందజేశారు. గత 100 ఏళ్ల నుంచి ఆలయ చుట్టుపక్కల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు అభివృద్ధి, మాఢవీధుల విస్తరణ పేరుతో తమ పొట్టకొడుతున్నారని, తమకు సొంత స్థలాలు, ఇల్లు కానీ లేవని, విస్తరణతో మమ్ములను ఖాళీ చేయిస్తే చాలా నష్టపోతామని, తమకు వ్యాపారం నిమిత్తం షాపులు ఏర్పాటు చేయాలని, ఇప్పుడున్న షాపులు తొలగిస్తే నష్టపరిహారం ఇప్పించాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో చిరువ్యాపారులు పాల్గొన్నారు.

## రోడ్డు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్న తండావాసులు





**టేకులపల్లి, మార్చి 25, ప్రజాజ్యోతి :** గత రెండు సంవత్సరాలుగా రోడ్డు పనులు నిర్వహిస్తూ అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వాహనాన్ని దాసుతండా, రేగుల తండా గ్రామస్తులు అడ్డుకున్నారు. టేకులపల్లి మండల పరిధిలో బోడు గ్రామంలో వివిధ పనులను పరిశీలించేందుకు బోడు వెళ్తున్న జిల్లా కలెక్టర్ వాహనాన్ని దాస్ తండా గ్రామపంచాయతీ పరిధి రేగుల తండా, దాస్తండా గ్రామస్తులు రోడ్డుపై నిలబడి కలెక్టర్ వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు మధ్యలోనే సంపూర్తిగా వదిలేయడంతో ఈ మార్గం లో కోయగూడెం ఓసి నుండి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా ప్రతిరోజు క్రమం తప్పకుండా లారీలు, టిప్పర్లు నిరంతరం తిరగటం వలన రోడ్డు తిరుగుతూ ఉన్న ఇండ్లల్లోకి దుమ్ము ధూళి చేరి వలన అనారోగ్యానికి గురవుతున్నామని త్వరగా నిర్మాణ పనులు పిపూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ వారం రోజుల్లో తారు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ హామీతో గ్రామస్తులు తప్పుకున్నారు.

## నారాయణ పాఠశాలలో వేడుకగా 'అమ్మకు వందనం' కార్యక్రమం

- ప్రతి ఒక్కరు తల్లితండ్రులను గౌరవించాలి ఏ.జి.ఎం యోగ రాంకీ






**పాల్వంచ, మార్చి 25, ప్రజా జ్యోతి:** నెహ్రూనగర్ నారాయణ పాఠశాలలో 'ఫ్యామిలీ బ్లెస్స్' కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహారావు అధ్యక్షతన అత్యంత వేడుకగా 6వ , 7వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు, ఈ సందర్భంగా 'తల్లికి వందనం' అనే స్లోగన్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులు తమ మాతృమూర్తులకు పాదపూజ చేసి, శాలువా, పూలతో ఘనంగా సత్కరించి ఆశ్చర్యకరమైన బహుమతులు అందచేసి వారిపై తమ ప్రేమను చాటుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లి తండ్రుల గొప్పతనాన్ని వివరిస్తూ, వారి ప్రేమపూర్వక ఆశీర్వచనాలు తీసుకోవడం అందరి హృదయాలను అమితంగా కదిలించింది, ఈ సందర్భంగా తల్లి తండ్రులు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలో తల్లితండ్రుల ప్రాముఖ్యతను తెలిపే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం, ఈ వేదికపై తమ పిల్లల ప్రేమపూర్వక పలుకులు వింటుంటే తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, కన్నీళ్లు తుడుచుకుంటూ అనాదభాష్పలు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేస్తూ నారాయణ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఏ.జీ.ఎం యోగ రాంకీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కనుమరుగయిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, విలువలతో కూడిన విద్యను, నైతిక ప్రవర్తను విద్యార్థులకు అందించడంలో తమ నారాయణ విద్యాసంస్థ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అమ్మ ప్రేమ అనంతం, అమ్మ మాట అమృతం, అమ్మ కరుణ అపారం, అమ్మ అనే మాటే అనిర్వచనీయం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈ టెక్నో కోఆర్డినేటర్ ప్రవీణ్, ఈ–చాంప్స్ కోఆర్డినేటర్ వినోద, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ నీలిమ, ఈ–టెక్నో ఏ.డి రామకృష్ణ, 10వ తరగతి ఇంచార్జి మల్లేష్, దీప్తి, అనూష, సుజిత్, రమేష్, సురేష్, కీర్తి, ప్రీతి, వినయ్, ఏ.వో వీర పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

- మాజీ మంత్రి వనమా



**పాల్వంచ, మార్చి 25, ప్రజా జ్యోతి:** స్థానిక మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు స్వగృహం నందు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 15 నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేసి దివాలా తీయించారు, ఎన్నికల అప్పుడు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా అసంతృప్తితో ఉన్నారు, రైతు రుణమాఫీ ఒక బూటకం, రైతు బంధు– రైతు బీమా పూర్తిగా ఫెయిల్ అయింది, రాష్ట్రంలో పరిపాలన అస్తవస్తంగా ఉంది. ఒకరికొకరు సుతి లేదు, కాంగ్రెస్ పాలన – బి ఆర్ స్ పాలనపై ప్రజలు భేరిజు వేసుకుంటున్నారు, ఎన్నికలప్పుడు ఇచ్చిన 6 గ్యారెంటీ ల అమలు ఎక్కడికి పోయింది? ఈ 6 గ్యారంటీలు అమలు చేసేదాకా బి ఆ ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుంది, రేవంత్ రెడ్డి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వ్యవహరించడం లేదు, రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి, కాంగ్రెస్ కు ఎందుకు ఓట్లు వేశాము అని ప్రజలు తిట్టుకుంటున్నారు, మదన పడుతున్నారు, ఎన్నికలు పెడితే బిరస్ సింగిల్ గా అధికారంలోకి రావడం ఖాయం, ఒకప్పుడు కెసిఆర్ హయాంలో పండుగ అంటే, కెసిఆర్ అనేక రకాల సహాయ సహకారాలు అందించేవారు అన్నారు. ఇప్పుడు రంజాన్ తోఫా ఎక్కడికి పోయింది క్రిస్టియన్స్ కు నూతన వస్త్రాల పంపిణీ ఎక్కడ మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారు, మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఒక దివాలాకోరు, ఇది ఒక అంకెల గారడి పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన బడ్జెట్ రాష్ట్రంలో బీసీలకు పూర్తి అన్యాయం యాదవులకు కెసిఆర్ గొర్రెలు ఇచ్చారు, ఈరోజు పట్టించుకునే నాథుడే లేడు, రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ, కాంగ్రెస్ అసమర్ధ విధానాల వలన తెలంగాణ ప్రభుత్వం తిరోగమన దిశలో నడుస్తుంది, వచ్చే నెల 27 వ తారీఖున జరిగే బిరస్ సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేస్తాం, కొత్తగూడెం నియోజకవర్గం నుండి భారీగా హాజరవుతాం, ఎన్ని అవాంతారాలు ఎదురైనా చివరి రక్తం బొట్టు వరకు రాజకీయాలలో ఉంటాం, వెనుకడుగు వేసేది లేదు, ఈ కార్యక్రమంలో బిరస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతామాలక్ష్మి , పాల్వంచ పట్టణ బిరస్ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, కో–ఆపరేటివ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, మండల బిరస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్మూర్తి, సీనియర్ నాయకులు కనగాల బాలకృష్ణ, మల్లెల రవిచంద్ర, కొత్వాల సత్యం, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందునాయక్, సమ్మయ్య గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, తెలంగాణ గిరి, ఆర్ కె, నామా నవీన్, కుంపటి శివ, భూక్య విరన్న, బి ఆర్ స్ పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కంచర్ల రామారావు, పత్తిపాటి శ్రీను, కొండలరావు, జగ్గు తండ సేవ్య, మస్తాన్, హబీబ్, గంగుల చంద్రశేఖర్, నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

## నికర వేతనం ఇవ్వాల్సిందే


- వాగ్దానాలు ఇచ్చి వెనకడుగు వేస్తే ఎలా..?.. పిట్టల అర్జున్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు
- ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఆశా కార్యకర్తలు







**అశ్వారావుపేట, మార్చి 25, ప్రజాజ్యోతి:** ఆశాకార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన నికర వేతనం రూ.18వేలు ఇవ్వాలని, దానితోపాటు వారి సమస్యలు పరిష్కరించాలని సోమవారం తలపెట్టిన హెల్త్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశా కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేసి అరెస్టు చేయటానికి నిరసిస్తూ మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని వివేకానంద కూడలిలో ఆశా కార్యకర్తలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల వద్దకు వచ్చి ప్రస్తుత అధికారంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు ఎన్నో హామీలు ఇచ్చారని ,వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని వాగ్దానాలు చేశారని ఇప్పుడు వారే ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా అడ్డుపడుతున్నారని మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 నెలలు దాటిన ఏ ఒక్కరోజు ఆశా కార్యకర్తల సమస్యల గురించి, వేతనాల పెంపు పై మాట్లాడకపోవడం దారుణమన్నారు. కార్మికుల కష్టాల కోసం ఉద్యమాలు నిర్వహిస్తుంటే అణిచివేయాలన్నా ధోరణిలో ఉన్న ఏ పాలక పార్టీ కూడా ఎక్కువ కాలం అధికారంలో ఉండలేదన్న విషయాన్ని ప్రస్తుత పాలకులు గుర్తించుకోవాలన్నారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా చేస్తు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అడ్డుకొని సిఐటి నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించి వ్యక్తిగత పూచి కత్తు పై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శీను, కే. భారతి, నాగమణి, దుర్గమ్మ, సుభాని, బుల్లెమ్మ ,రజిని, తిరుపతమ్మ, సిపిఎం మండల కార్యదర్శి సోడియం ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, కుంజా మురళి ,తదితరులు పాల్గొన్నారు.





# కాసుల కోసం... కడుపు కోత

ఓ స్త్రీ మూర్తి అమ్మగా మారటమంటే ఓ కల.. ఆమె అమ్మగా మారే క్రమంలో మరో జన్మ ఎత్తినట్టేనని పెద్దలు అంటారు... అటువంటి అమ్మకు మనం ఇచ్చే బహుమతి ఏంటో తెలుసుకుందామా...? ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు అనే తేడా లేకుండా ఏ ఆసుపత్రి చూసిన ఆపరేషన్ ద్వారానే ప్రసవాలను చేస్తూ, సాధారణ ప్రసవాల కన్నా కోతలకే మొగ్గు చూపిస్తున్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మహిళలకు ప్రసవాల సమయం లో ఇబ్బందులు లేకుండా చూడాలని జాతీయ, అంతర్జాతీయ సంస్థలు మొత్తుకుంటున్నా అధికారులు పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించడం లేదు.

- తగ్గుతున్న సాధారణ ప్రసవాలు..
- పెరుగుతున్న సిజేరియన్ ల సంఖ్య
- ప్యాకేజీల పేరుతో ప్రైవేట్ హాస్పటల్ లలో ఆపరేషన్లు
- ఆడబిడ్డ అమ్మవాలంటే అష్ట కష్టాలే
- ఆపరేషన్ తో భవిష్యత్ లో ఇబ్బందులేన్నో...

◆ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

కొన్ని ప్రేవేట్ హాస్పిటల్ అయితే ప్యాకేజీల పేరుతో భారీగా ఫీజుల రూపంలో డబ్బులు వసూలు చేస్తూ ఆపరేషన్ లను ప్రోత్సహిస్తున్నారనే అపవాది ఉంది. ఆపరేషన్ లు చేయటం వలన మహిళలకు భవిష్యత్తులో గర్భసంచులకు ఇబ్బందులు ఎదురవుతాయని, అత్యవసర సమయంలో వారికి ఆపరేషన్ అవసరమైతే ఇబ్బందులు తప్పవని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యుహెచ్ఓ ) ఎంతగా హెచ్చరించిన కళ్ళముందు కనిపించే కాసుల ముందు వారి మాటలు తలకెక్కటం లేదు.

## ఆపరేషన్ ఎప్పుడు , ఎందుకు చెయ్యాలి..?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల అనుగుణంగా సాధారణంగా గర్భిణీలు ఇబ్బందులు ఎదుర్కొంటే తప్ప ఆపరేషన్ చేయకూడదు.. అవకాశం ఉన్నాంతవరకు సాధారణ ప్రసవాలను మాత్రమే చేయాలి. ఆసుపత్రు లు ప్రభుత్వనివి అయినా ప్రైవేటువి అయిన అధిక శాతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగానే చూడాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, డబ్ల్యూహెచ్ఓ అనేకసార్లు



హెచ్చరిస్తూ సూచనలు చేయటమే కాకుండా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సైతం తెలిపారు. కానీ వారి సూచనలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నట్లు మాత్రం కనిపించలేదు.

## ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రసవాలకు ప్యాకేజిలా...?

ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు అవకాశం ఉన్న చేయటం లేదని ,ఆసుపత్రులను బట్టి ప్యాకేజీలు మాట్లాడుకుని ఆపరేషన్ చేస్తున్నారన్న అపవాది ఉంది. ప్రతి ఆపరేషన్ కు రూ.40వేల నుంచి రూ.50 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది గర్భిణీలు కాన్పు కోసం హాస్పిటల్ కి రాగానే ప్యాకేజీలు మాట్లాడుకుని ఆసుపత్రిలో చేర్పిస్తున్నారు సాధారణ ప్రసవాలకు అవకాశం ఉన్న ఆపరేషన్లకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలుస్తుంది. ఉదాహరణకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని వినాయకాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో 2024 జనవరి నుండి 2025 జనవరి వరకు 595 ప్రసవాలు జరగగా ప్రభుత్వ ఆసుపత్రులలో 390 ప్రసవాలు జరిగాయి..అందులో 221నార్మల్ కాగా ,169 ఆపరేషన్ ద్వారానే ప్రసవాలు జరిగాయి.. ఇక ప్రైవేటు హాస్పిటల్లో 205 ప్రసవాలు జరగగా అందులో 178 ఆపరేషన్ ద్వారా జరిగితే 27 మాత్రమే సాధారణ కాన్పులు జరిగాయి. ఈ గణాంకాలను బట్టి చూస్తే ప్రేవేట్ హాస్పిటల్స్ లో ఆపరేషన్ లు ఏ విధంగా జరుగుతున్నాయో తెలుస్తుంది.

## సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూస్తాం...


**డాక్టర్ భాస్కర్ నాయక్..**
**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**



జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూస్తున్నమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ అన్నారు. ఇంతకు ముందే ప్రైవేటు ఆసుపత్రులలో కూడా సాధారణ ప్రసవాలు జరిగేలా ఆదేశాలు ఇచ్చామని, ప్రతినెలా ప్రైవేట్ హాస్పిటల్ లో తనిఖీ చేస్తూ వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైనా ఆపరేషన్ చేస్తే కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు.

## అవకాశం ఉన్నంతవరకు సాధారణ కాన్పు కే ప్రాధాన్యం ఇవ్వాలి...

**డాక్టర్ రాధారుక్మిణి..**
**సూపరింటెండెంట్, సామాజిక ఆరోగ్య కేంద్రం అశ్వారావుపేట**



కాన్పు కోసం వచ్చే గర్భిణీలకు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ ఏవైనా సాధారణ కాన్పు చేసేందుకే ప్రాధాన్యం ఇవ్వాలి.. ఆపరేషన్ చేయడం వలన భవిష్యత్తులో మహిళలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ప్రస్తుతం ఉన్న ఆహారపు అలవాట్లతో ఆ ఇబ్బందులు మరింత పెరిగే అవకాశం ఉంది.. అందువలన ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే అవకాశం ఉన్నంతవరకు మేము సాధారణ కాన్పు చేసేందుకే ప్రయత్నం చేస్తాం.

## సాధారణ ప్రసవమే అన్ని విధాలా మేలు...

**రాందాస్ నాయక్...**
**వైద్యాధికారి , వినాయకపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**



కాన్పుకోసం వస్తే అవసరం లేకున్నా ఆపరేషన్ చేయడం వలన మహిళలకు భవిష్యత్తులో కొన్ని ఆపరేషన్ చేయవలసిన అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.. అందువలన ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ శాతం సాధారణ కాన్పులు చేసేందుకుచూస్తాం..అత్యవసరం అయితే తప్ప ఆపరేషన్ చెసే పరిస్థితి రాదు..కాన్పు సమయంలో ఎలా ఉండాలో క్షేత్రస్థాయిలో సిబ్బందితో అవగాహన కూడా కల్పిస్తున్నాం..